క్లుప్తంగా

ఓం సదనంలో రుద్రాభిషేకం



108 శివలింగాలకు రుద్రాభిషేకం చేస్తున్న అర్చకులు

కొత్తవలస: తుమ్మికాపల్లి గేటు సమీపంలోని ఓం సదనం ఆశ్రమంలో భాద్రపద మాస మహాశివరాత్రి సందర్భంగా సోమవారం 108 శివలింగాలకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అర్చకులు ఉమామహేశ్వరశర్మ, కిరణ్‌కుమార్‌శర్మ, జగన్నాథశర్మ భక్తులతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం హోమం నిర్వహించారు.

పౌరహక్కులపై అవగాహన



కొత్తవలసలోని ఎస్సీ కాలనీలో పర్యటిస్తున్న తహసీల్దార్ నీలకంఠరావు,అధికారులు

కొత్తవలస: సివిల్‌రైట్స్ డే సందర్భంగా స్థానిక సంత సమీపంలోని ఎస్సీ కాలనీలో పౌరహక్కులపై తహసీల్దార్ బి.నీలకంఠరావు సోమవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సమానమేనని, ఎవరి పై ఎవరూ వివక్ష చూపరాదన్నారు. కుల వివక్ష లేకుండా అంతా కలిసిమెలిసి ఉండాలని సూచించారు. టీ,కాఫీ హోటళ్లలో రెండు గ్లాసుల విధానం ఉండకూడదన్నారు.అనంతరం అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. డిప్యూటీ తహసీల్దార్ టి.రమేష్, ఈఓ రత్నమాళిక, కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ రామస్వామి, వార్డు మెంబర్ బి.కుమారి, ఏఎస్ఐ ప్రకాష్, వీఆర్ఓ ఎం.రామానుజం తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ సేవలను వినియోగించుకోండి



మాట్లాడుతున్న సబ్‌డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర

గజపతినగరం: పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గజపతినగరం సబ్‌డివిజన్ పోస్టల్ కార్యాలయ ఇన్‌స్పెక్టర్ బొద్దల ఉపేంద్ర సూచించారు. స్థానిక సబ్‌డివిజన్ పోస్టల్ కార్యాలయంలో సోమ వారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని పోస్టాఫీసుల్లో ఆర్డీ, ఫిక్స్‌డ్ డిపాజిట్, ఇన్సూరెన్స్ పాలసీలు చేసుకోవచ్చని, ఆడపిల్లల కోసం సుకన్యా సమృద్ధి యోజన తదితర పథకాలు ఉన్నాయని చెప్పారు.గజపతినగరం సబ్‌డివిజన్ పరిధిలో 83 బ్రాంచ్ పోస్టాఫీస్‌లు, 8 సబ్ పోస్టాఫీస్‌లు ఉన్నాయని, వీటన్నింటిలోనూ ఈ సేవలు పొందవచ్చని పేర్కొన్నారు.

శ్రీరాంపురంలో వైద్యశిబిరం



శిబిరంలో వైద్య సేవలందిస్తున్న డాక్టర్ తేజేశ్వరరెడ్డి, సిబ్బంది

లక్కవరపుకోట: మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో ఎల్.కోట పీహెచ్‌సీ వైద్యాధికారి తేజేశ్వరరెడ్డి 68 మందికి వివిధ వైద్య పరీక్షలు చేశారు. బీపీ, సుగర్ వ్యాధిగ్రస్తులతో పాటు ఇతర అనారోగ్య సమస్య లతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులు, చిన్నారులకు వైద్య పరీక్షలు చేశారు. పిల్లలు వయస్సుకు తగ్గ బరువు ఉన్నదీ లేనిది పరీక్షించారు. వైద్య సిబ్బంది వి.నాగమణి, కె.వి.ఎస్.రాజు, గౌరి,హేమ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థిని జ్యోతిని అభినందిస్తున్న హెచ్‌ఎం సత్యనారాయణ, పీడీ వెంకటరమణారావు

మెరకముడిదాం: మండలంలోని బిల్లలవలస ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని బార్నాల జ్యోతి స్కూల్ గేమ్స్ అండర్–17 రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల కు ఎంపికైందని హెచ్‌ఎం సత్యనారాయణ సోమవారం తెలిపారు.కొత్తవలసలో సెప్టెంబర్ 28న నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థిని ఉత్తమప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయికి అధికారులు ఎంపిక చేశారు. విద్యార్థినిని హెచ్‌ఎంతో పాటు పీడీ వి.వెంకటరమణారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



చీపురుపల్లిరూరల్(గరివిడి): అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసిన పౌష్టికాహార పదార్థాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కళావెంకటరావు

చీపురుపల్లిరూరల్(గరివిడి): పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు సూచించారు. పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా గరివిడి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చీపురుపల్లి, గరివిడి, గుర్ల, మెరకముడిదాం ఐసీడీఎస్‌ల ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం సర ఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్త లు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, పౌర సరఫరాలశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ గద్దే బాబూరావు, టీడీపీ నాయకులు కె.త్రిమూర్తుల రాజు తదితరులు పాల్గొన్నారు.



శృంగవరపుకోట: ఎస్.కోటలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటవస్తువులు అందజేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది, అతిథులు

చిన్నారుల అవస్థ

ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన కార్యక్రమం ఎమ్మెల్యే సకాలంలో రాకపోవడంతో 12 గంటల వరకు ప్రారంభం కాలేదు. ఉదయం 9 గంటలకే అధికారులు అక్కడికి గర్భిణు లు, బాలింతలను తీసుకువచ్చారు. చిన్నారులను అంగన్‌వాడీ సిబ్బంది వివిధ వేషధారణలతో ముస్తాబు చేయించి తీసుకువచ్చారు. మధ్యాహ్నం 2 గంటలకు కార్యక్రమం ముగిసే వరకు చిన్నారులు, గర్భిణులను అక్కడే ఉంచడంతో అవస్థలు పడ్డారు.

ఉపకరణాలను సద్వినియోగించుకోవాలి

శృంగవరపుకోట/ జామి/ దత్తిరాజేరు/ వేపాడ: కేంద్ర మహిళా, శిశు వికాస మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో సక్షం పేరిట ఎంపిక చేసిన అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన ఉపకరణాలను సద్వినియోగించుకోవాలని ఐసీడీఎస్ సిబ్బంది సూచించారు. ఎస్.కోటలోని శ్రీనివాసకాలనీ, బర్మాకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ పీఓ ఉమ ఆధ్వర్యంలో, జామి ఎస్సీకాలనీలో అంగన్‌వాడీలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ డి.సునీత ఆధ్వర్యంలో, దత్తిరాజేరు మండలంలోని ఎస్.భూర్జవలస అంగన్‌వాడీలో సూపర్ వైజర్ అపర్ణరాణి, వేపాడ మండలంలోని దుంగాడ, చామలాదేవీ అగ్రహారం, బల్లంకి, ముకుందపురం, అరిగిపాలెం, కె.జి.పూడి, తదితర సక్షం అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ వాటిక పోగ్రాం సోమవారం నిర్వహించారు. ఎస్.కోటలో స్థానిక సర్పంచ్ సంతోషికుమారి మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేందుకు పౌష్టికాహారాన్ని సమతుల్యంగా ఇవ్వడమే ప్రధాన మార్గం అని చెప్పారు. అంగన్‌వాడీ కార్యకర్తల సూచనలు, సలహాలను బాలింతలు, గర్భిణులు పాటించాలన్నారు. పీఓ ఉమ పోషణవాటిక కార్యక్రమం లక్ష్యాలు, ఆశయాలను వివరించారు. కేంద్రాలకు అందజేసిన పరికరాలను, ఆర్‌ఓ ప్లాంట్‌లను అతిథులు ప్రారంభించారు. రంగోళి పోటీలు నిర్వహించి తల్లులకు, వారి పిల్లలకు బహుమతులు అందజేశారు. పిల్లలను ఆరోగ్యంగా పెంచిన తల్లులకు బహుమతులు అందజేశారు. తక్కువ ఖర్చుతో పోషకాహారం తయారు చేసుకునే విధానాన్ని వివరించారు.జామి ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సర్పంచ్ చిప్పాడ లక్ష్మి, ఎంపీటీసీ సూరిదేముడు సీమంతం చేశారు.



వేపాడ: వేపాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో సక్షం కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది



జామి : జామి అంగన్‌వాడీకేంద్రంలో గర్భిణికి సీమంతం చేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది



దత్తిరాజేరు: ఎస్.భూర్జవలస అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కల్పిస్తున్న సూపర్ వైజర్ అపర్ణరాణి

కేజీబీవీ విద్యార్థినుల సత్తా

చీపురుపల్లిరూరల్(గరివిడి): స్కూల్ గేమ్స్ పోటీల్లో గరివిడి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాల యం (కేజీబీవీ) విద్యార్థినులు సత్తా చాటారు. పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బి.సౌజన్య రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో తృతీయ స్థానం సాధించింది. అలాగే ఫుట్‌బాల్ పోటీల్లో అండర్–14 విభాగంలో వి.పూర్ణిమ, అండర్–17 విభాగంలో ఆర్.మాలతి, సాఫ్ట్‌బాల్ పోటీల్లో అండర్–17 విభాగంలో పి.జ్ఞానేశ్వరి నియోజకవర్గ స్థాయిలో సత్తా చాటి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు విద్యార్థినులను కేజీబీవీ ఎస్‌ఓ ఈ.దనలక్ష్మి, పీఈటీ కె.రామలక్ష్మి, ఉపాధ్యాయినులు అభినందించారు.



విద్యార్థినులను అభినందిస్తున్న ఎస్‌ఓ, ఉపాధ్యాయినులు

నేడు మండల సర్వసభ్య సమావేశం

గంట్యాడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పీరుబండి హైమావతి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ వై.భవానీ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

దేవదాయశాఖ ఈఓగా శ్రీనివాస్

చీపురుపల్లి: స్థానిక శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఈఓగా బి.శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈయన విశాఖపట్నంలోని ఎంవీపీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇదివరకు ఇక్కడ పని చేసిన జి.శ్రీనివాస్‌కు బదిలీ అయ్యింది.

సీహెచ్‌సీ సూపరింటెండ్‌గా సుధీర్

చీపురుపల్లి: పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం(సీహెచ్‌సీ) సూపరింటెండెంట్‌గా అనస్థీషియా విభాగం వైద్యులు సుధీర్ బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ నాయక్ డిప్యూటీ సివిల్ సర్జన్ కావడంతో ఆయన స్థానంలో సివిల్ సర్జన్‌గా ఉన్న డాక్టర్ సుధీర్‌ను సూపరింటెండ్‌గా నియమిస్తూ డీసీహెచ్ఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఆయా తొలగింపు సరికాదు

గజపతినగరం: మండలంలోని రామన్నపేట స్కూల్‌లో పని చేస్తున్న ఆయా వెలగాడ జానకిని రాజకీయ కారణాలతో తొలగించడం సరికాదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు వి.లక్ష్మి అన్నారు. ఆయాగా జానకిని కొనసాగించాలని కోరుతూ స్థానిక ఎమ్మార్సీ వద్ద సోమవారం నిరసన తెలిపారు. లక్ష్మి మాట్లాడుతూ ఆయా స్కూల్‌కు వెళ్లి పని చేస్తున్నా హెచ్‌ఎం హాజరు వేయడం లేదని అన్నారు. ఇదే విషయం ఎంఈఓ,డీఈఓల దృష్టికి కూడా తీసుకువెళ్లామన్నారు. ఆయాగా జానకినే కొనసాగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు సంతకాలు చేసిన వినతిపత్రాన్ని ఎంఈఓకు అందజేయాలని కోరుతూ ఎమ్మార్సీ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ లావణ్యకు అందజేశారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ



గజపతినగరం: బంగారమ్మపేటలో విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పరీక్షిస్తున్న ఎంఈఓ విమలమ్మ



వేపాడ: వావిలపాడు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో పాఠాలు చదివిస్తున్న ఎంఈఓ జగదీశ్వరరావు



వేపాడ: సోంపురంలో పదోతరగతి విద్యార్థినులకు సూచనలు చేస్తున్న ఎంఈఓ -2 బాలభాస్కరరావు




గజపతినగరం: ఎం.వెంకటాపురంలో విద్యార్థులతో పాఠాలు చదివిస్తున్న ఎంఈఓ-2 సాయిచక్రధర్

గజపతినగరం: చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంఈఓలు విమల మ్మ, సాయి చక్రధర్ సూచించారు. మండలంలోని బంగారమ్మపేటలోని ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ విమలమ్మ, ఎం.వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ–2 సాయిచక్రధర్ సోమవారం తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల హాజరు, వర్క్‌బుక్‌లను పరిశీలించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేసి వారి విద్యా సామర్థ్యాన్ని పరీక్షించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజన వంటలు చేయాలని నిర్వాహకులకు సూచించారు.

పాఠశాలల సందర్శన

వేపాడ: మండలంలోని వావిలపాడు ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ జగదీశ్వరరావు, సోంపురం ఉన్నత పాఠశాలను ఎంఈఓ–2 బాలభాస్కరరావు సోమవారం సందర్శించారు. విద్యార్థుల హాజరు రికార్డులను పరిశీలించారు. వావిలపాడులో విద్యార్థుల వర్క్‌బుక్‌లను ఎంఈఓ జగదీశ్వరరావు పరిశీలించడంతో పాటు వారితో పాఠాలు చదివించారు. సోంపురం హైస్కూల్‌లో పదోతరగతి విద్యార్థులకు ఎంఈఓ–2 బాలభాస్కరరావు పలు సూచనలు చేశారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న సీఐ షణ్ముకరావు

కొత్తవలస: విద్యార్థులు మత్తుపదార్థాల జోలికి పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కొత్తవలస సీఐ సీహెచ్.షణ్ముకరావు సూచించారు. సంకల్పం కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై స్థానిక వాగ్దేవి కళాశాలలో విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. ప్రతి మనిషి జీవితంలో కౌమార దశ అత్యంత కీలకమైనదని, ఈ దశలోనే జీవితాన్ని మలచుకోవాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండా లని, మాదక ద్రవ్యాల జోలికి పోవద్దని చెప్పారు. కళాశాల ప్రాంగణంలో ఎవరైనా మాదక ద్రవ్యాలను వినియోగిస్తు న్నట్లు తెలిస్తే పోలీస్‌లకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల కరస్పాండెంట్ కె.మహేశ్వరరావు, ప్రిన్సిపాల్ సీహెచ్.ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

దబ్బిరాజుపేటలో పారిశుద్ధ్య పనులు

వేపాడ: మండలంలోని దబ్బిరాజుపేటలో సర్పంచ్ దండు ముత్యాలమ్మ సోమవారం పారిశుద్ధ్య పనులు చేయించారు. పారిశుద్ధ్య కార్మికులు కాలువల్లో పూడిక, చెత్తను తొలగించారు. గ్రామస్తులు చెత్తను ఆరుబయట, కాలువల్లో పారబోయకుండా డస్ట్‌బిన్‌లలో వేసి ఇళ్ల వద్దకు వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు అందజేయాలని సూచించారు.

యోగా గురువు రాపర్తి జయంతి వేడుకలు



యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

జామి: యోగా చైతన్య సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ యోగా గురువు రాపర్తి రామారావు జయంతి వేడుకలను విజినిగిరి యోగా చైతన్య ఆశ్రమంలో యోగా చైతన్య సంస్థ గురువు టి.ఎల్.నర్సింహారావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ట్రస్టీ సభ్యులు మాట్లాడుతూ రామారావు వేలా ది మందికి యోగా విద్యను నేర్పించారని చెప్పారు. దేశ విదేశాల్లో యోగా ప్రాచుర్యాన్ని తెలియజేసిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన యోగా ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం అన్న సమారాధన చేశారు.

25 మద్యం సీసాల స్వాధీనం

గజపతినగరం: అక్రమంగా మద్యం తరలిస్తున్న మండల కేంద్రానికి చెందిన పసుమర్తి అప్పలరాజు అనే వ్యక్తిని మండల కేంద్రంలోని చంపావతి నది బ్రిడ్జిపై పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి నుంచి 25 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని,రిమాండ్‌కు తరలించామని ఎస్‌ఐ కె.లక్ష్మణరావు తెలిపారు.

సోంపురంలో...

వేపాడ: మండలంలోని సోంపురం గ్రామంలో పోలీసులు నిర్వహించిన దాడుల్లో ఓ వ్యక్తి వద్ద ఎనిమిది మద్యం సీసాలు పట్టుబడినట్లు వల్లంపూడి ఎస్‌ఐ దేవి తెలిపారు. మద్యంసీసాలను స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

భర్త ఇంటి ముందు భార్య ధర్నా



పోతనాపల్లిలో సుధాకర్ ఇంటి ముందు ధర్నా చేస్తున్న పరమేశ్వరి, తదితరులు

శృంగవరపుకోట: తనను నమ్మించి పెళ్లి చేసుకుని మోసం చేశాడంటూ భర్త ఇంటి ముందు భార్య ధర్నా చేసింది. వివరాల్లోకి వెళ్తే.. ఎస్.కోట మండలం పోతనాపల్లి గ్రామానికి చెందిన పూడి సూధాకర్ హైదరాబాద్‌లో సీసీఎస్‌లో హోంగార్డుగా పని చేస్తున్నారు. అక్కడ ప్రైవేటు ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న పరమేశ్వరిని ప్రేమించి 2014లో పెళ్లి చేసుకున్నాడు. అక్కడే నివాసం ఉండేవారు. ఏడాది కిందట తన తండ్రి చనిపోయాడని అబద్ధం చెప్పి సుధాకర్ తన స్వగ్రామం పోతనాపల్లి వచ్చాడు. ఇక్కడ తనక వివాహం జరిగిందన్న సంగతి ఎవ్వరికీ చెప్పకుండా విశాఖపట్నం జిల్లా ఆరిలోవకు చెందిన ఉమామహేశ్వరిని పెళ్లి చేసుకున్నాడు. ప్రస్తుతం ఆమె గర్భిణి. విషయం ఆలస్యంగా తెలుసుకున్న పరమేశ్వరి సోమవారం పోతనాపల్లి గ్రామానికి చేరుకుని సుధాకర్ ఇంటి ముందు జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలు మట్టా జయంతి, తదితర మహిళలతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా జయంతి మాట్లాడుతూ దళిత యువతిని ప్రేమపేరుతో నమ్మించి, మోసం చేసి, ఇప్పుడు తన వెలమ సామాజిక వర్గానికి చెందిన మరో యువతిని పెళ్లిపేరుతో మోసం చేసిన ప్రబుద్ధుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత దళిత మహిళ పరమేశ్వరికి న్యాయం చేయాలని కోరారు. ఆయనపై ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఈ ఏడాది జూన్ 12న ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

పరామర్శ



గజపతినగరం: అరుణ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

గజపతినగరం: నియోజకవర్గ జనసేన నాయకురాలు, మాజీ మంత్రి పడాల అరుణ కుమారుడు శరత్‌చంద్ర అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గజపతినగరంలో అరుణ కుటుంబాన్ని సోమవారం ఆమె నివాసంలో పరామ ర్శించారు. జెడ్పీటీసీ గార తవుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు, తుమికాపల్లి, మధు పాడ,కాలం రాజుపేట గ్రామాల సర్పంచ్‌లు బెల్లాన త్రినాథరావు, కడుపుట్ల పైడిపునాయుడు, గేదెల ఈశ్వరరావు, జిన్నాం మాజీ సర్పంచ్ యిజ్జిరోతు వెంకటరమణ, కాలంరాజుపేట ఎంపీటీసీ గేదెల జగదీష్, నాయకులు కర్రి రాము నాయుడు, చందక శంకర్ పరామర్శించిన వారిలో ఉన్నారు.

మామిడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కొత్తవలస: కొత్తవలస మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ మామిడి సరయ్యశెట్టి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సోమవారం పరామర్శించారు. సరయ్యశెట్టి భార్య సావిత్రి అనారోగ్యంతో ఇటీవల మరణించారు. సరయ్యశెట్టి నివాసానికి కడుబండి వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి వెళ్లి సావిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, మాజీ ఎంపీపీ గొరపల్లి శివ,నాయకులు బొంతల వెంకటరావు, పల్లా భీష్మ, మదీన ప్రకాష్, లెంక వెంకన్నపాత్రుడు పరామర్శించిన వారిలో ఉన్నారు.



కొత్తవలస: సావిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కడుబండి



గుర్ల: నర్సింహులు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నర్సింహులు కుటుంబానికి...

గుర్ల: మండలంలోని సదానందపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు రెడ్డి నర్సింహులు ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు సోమవారం పరామర్శించారు. నర్సింహులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఇటీవల అదే గ్రామానికి చెందిన రెడ్డి సీతమ్మ, దమరసింగికి చెందిన మాజీ సర్పంచ్ మీసాల సత్యనారాయణ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాలనూ పరామర్శించారు. బెల్లాన బంగారునాయుడు, జమ్ము సర్పంచ్ గొర్లె నరసింహమూర్తి, నాయకులు మంత్రి వెంకటరమణ, మీసాల ప్రసాద్ పరామర్శించిన వారిలో ఉన్నారు.

సేవలతోనే గుర్తింపు



చీపురుపల్లి: ఉద్యోగ విరమణ చేసిన హెచ్‌ఎం రమేష్ దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘ నాయకులు, అనంతం



మెరకముడిదాం: పీఈటీ బాలకృష్ణ దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



కొత్తవలస: ఉపాధ్యాయుడు వెంకటరమణ దంపతులను సన్మానిస్తున్న యూటీఎఫ్ నాయకులు,విద్యార్థుల తల్లిదండ్రులు

చీపురుపల్లి: విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం అన్నారు. మండలంలోని రావివలస ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం పండు రమేష్ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. హెచ్‌ఎం రమేష్ దంపతులను పాఠశాలలో సోమవారం ఘనంగా సన్మానించారు. బాలుర ఉన్నత పాఠశాల పీఎంసీ కమిటీ చైర్మన్ గవిడి సురేష్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు వలిరెడ్డి రవీంద్రనాయుడు, యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మీసాల అప్పలనాయు డు, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్‌లు చంద్రశేఖర్, రేహానా బేగం, విశ్రాంత ఉపాధ్యాయులు గంగుపల్లి సత్యనారాయణ, ఎం.వి.ఎస్.ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు వెంకటరమణకు సన్మానం

కొత్తవలస: మండలంలోని చినమన్నిపాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కోన వెంకటరమణ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుడు వెంకటరమణ దంపతులను యూటీఎఫ్ మండల అధ్యక్షురాలు సీహెచ్.నిర్మలాకుమారి ఆధ్వర్యంలో సన్మానించారు. యూటీఎఫ్ నాయకుడు జి.వెంకటనాయుడు, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్‌పర్సన్ బొబ్బాది నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పీఈటీ బాలకృష్ణకు సన్మానం

మెరకముడిదాం: మండలంలోని బుధరాయవలస ఉన్నత పాఠశాల పీఈటీ కె.ఏ.బాలకృష్ణ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఉపాధ్యాయుడు బాలకృష్ణ దంపతులను పాఠశాలలో హెచ్‌ఎం శంబంగి రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సన్మానించారు.

వాహన తనిఖీలు



వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు

గజపతినగరం: గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు మండల ప్రధాన రహదారుల్లో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపడుతున్నారు. మండల కేంద్రంలోని మెంటాడ జంక్షన్ వద్ద ఎస్‌ఐ కె.లక్ష్మణరావు, పోలీసులు సోమవారం రాత్రి వాహన తనిఖీలు చేశారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు వాహనాల పత్రాలను పరిశీలించారు.